# గ్రామాలాభివృద్ధే లక్ష్యం


ఇబ్రహీంపూర్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్,ఎమ్మెల్యే


అల్లాపూర్‌లో బతుకమ్మ చీరల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

- ప్రభుత్వ ప్రోత్సహంతో కోట్లాది రూపాయలతో అభివృద్ధి
- సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు
- మళ్లీ గులాబీ జెండా ఎగరేద్దాం
- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి
- ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌తో కలిసి మునిపల్లి మండలంలో పర్యటన

మునిపల్లి,అక్టోబర్ 3: సీఎం కేసీఆర్ కృషితో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని సంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇబ్రహీంపూర్, బుధేరా, అల్లాపూర్, ఖమ్మంపల్లి, బోడిశెట్‌పల్లి, లింగంపల్లి, మొగ్దుంపల్లి, తాటిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అధిక సంఖ్యలో సీట్లు గెలుపొంది, రాష్ట్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

### బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు ఖాయం. పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గడప గడపకూ తీసుకుపోయి ప్రజలకు వివరించాలి. గత ప్రభుత్వాల హయాంలో ఒక్కో గ్రామానికి రూ.5 లక్షలు ఇస్తే మహా ఎక్కువయ్యేది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్కో గ్రామానికి రూ.60 లక్షలకు పైగా నిధులు మంజూరు చేసి, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది. సీఎం కేసీఆర్ చొరవతోనే రాష్ట్రంలోని ప్రతి గల్లీలో సీసీరోడ్లు నిర్మించాం. తెలంగాణలోని ప్రతి పల్లెలో సీసీ రోడ్లు నిర్మించడంతో గ్రామాలు అందంగా కనబడుతున్నాయి. అందోల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సుమారు రూ.50 లక్షలకుపైగా నిధులు కేటాయించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి ఎదురు లేదు. మునిపల్లి మండల అభివృద్ధికి పట్టువీడని విక్రమార్కుడి లెక్క నిధులు మంజూరు చేసుకునే దాక వినని వ్యక్తి పైతర సాయికుమార్. నిరంతరం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాడు.

**- చంటి క్రాంతి కిరణ్, ఎమ్మెల్యే , అందోల్**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

### కేసీఆర్ కాలనీ ప్రారంభం

మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ కాలనీని జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేశారు. కేసీఆర్ కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ భరోసా ఇచ్చారు. కేసీఆర్ కాలనీలో రోడ్లు అభివృద్ధి చేస్తానని, మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ కృషితో ఖమ్మంపల్లి గ్రామానికి రూ.కోటికి పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం గరీబోళ్లకు వరమని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందిజేశారు. మండలంలోని బుధేరా చౌరస్తాలో వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన కోలాటాల్లో ఎమ్మెల్యే సందడి చేశారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు పైతర సాయికుమార్, ఎంపీపీ శైలజా శివశంకర్, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మంతురి శశికుమార్, యువత విభాగం మండల అధ్యక్షుడు ఆనంద్‌రావు, మైనార్టీ అధ్యక్షుడు మౌలానా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలు వేగంగా చేపట్టాలి

- రేపటిలోగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయాలి
- ఈనెల 6లోగా 'సీఎం అల్పాహారం' ప్రారంభించాలి
- రెండు రోజుల్లో బతుకమ్మ చీరల పంపిణీ పూర్తికావాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి కలెక్టర్ శరత్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 3: సంగారెడ్డి జిల్లాలోని క్రీడా ప్రాంగణాలన్నింటికీ ఈ నెల 5వ తేదీలోగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయాలని కలెక్టర్ శరత్, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఆయా శాఖల అధికారులతో బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మి మంజూరు ఉత్తర్వులు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరల పంపిణీ, సీఎం అల్పాహారం ప్రారంభం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు వచ్చాయన్నారు. గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు 743, పట్టణ ప్రాంతాలకు 135 మొత్తం 878 తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు ఈ నెల 5వ తేదీలోగా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం బతుకమ్మ పండగకు అందజేస్తున్న బతుకమ్మ చీరలు జిల్లాలోని అన్ని మండలాలకు చేరుకున్నాయని, వీటిని రెండు రోజుల్లో పంపిణీ పూర్తి చేయాలన్నారు. డీపీవోకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ, డీఆర్డీవో బతుకమ్మ చీరల పంపిణీని పర్యవేక్షించాలని సూచించారు. ఈ నెల 6న జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సీఎం అల్పాహారం పథకాన్ని ప్రారంభించేందుకు ప్రతి నియోజకవర్గంలోని మున్సిపాలిటీలో ఒక పాఠశాలను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. బీసీ కులవృత్తులకు ఆర్థిక సాయం చేసేందుకు డబ్బులు అందుబాటులో ఉన్నాయన్నారు. నియోజకవర్గాలో బీసీ కులవృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ఈ నెల 6లోగా అందించడం పూర్తి కావాలన్నారు. గృహలక్ష్మి మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు ఈ నెల 6లోగా అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్ బిల్లులు పెండింగ్ లేకుండా చొరవచూపాలన్నారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో సురేశ్ మోహన్, జిల్లా యువజన క్రీడల అధికారి రాంచందర్‌రావు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

పాపన్నపేట, అక్టోబర్ 3: ఓటు హక్కు ఉన్న వారంతా వినియోగించుకోవాలని, ఓటేయకుండా దూరం గా ఉండొద్దన్న ఉద్దేశంతో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపా రు. మంగళవారం పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలెక్టర్ రాజర్షి షా ఆదేశానుసారం మాక్ పోలింగ్ నిర్వహించారు. మాక్ పోలింగ్‌ను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సత్యనారాయణ, స్వీప్ నోడ ల్ అధికారి రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ నరసింహులు, హెచ్‌ఎం మహేశ్వర్, అధ్యాపకులు భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, శ్రీనివాస్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్‌ఎస్‌లో చేరిక

మెదక్ అర్బన్, అక్టోబర్ 3: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసి మెదక్ నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హవేళీఘనపూర్ పరిధిలోని బూర్గుపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన లెంక సిద్ధరాములు, పులబోయిన భూమయ్య, ఇతర కార్యకర్తలు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రవీందర్‌గౌడ్, చిట్యాల శ్రీనివాస్, చాకలి బాలరాజు, తమ్మల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరెలు
- మెదక్ జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి


బాలనగర్ సర్పంచ్‌కు స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్

మెదక్ రూరల్, అక్టోబర్3: కేసీఆర్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించిందని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో స్పోర్ట్స్ కిట్స్‌ను ఆయా గ్రామాల సర్పంచ్‌లకు జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి అందజేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పోర్ట్స్ కిట్స్ అందజేయడంతో క్రీడాకారుల్లో ఉత్సాహం పెరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం యువత కోసం 11రకాల ఆట వస్తువులతో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ అందజేస్తున్నదన్నారు. యువత సద్వినియోగం చేసుకుని క్రీడా రంగంలో రాణించాలన్నారు. బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిన సీఎం కేసీఆర్, ప్రతి ఆడబిడ్డ ఆనందోత్సాహాలతో జరుపుకొనేలా చీరలు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడశాఖ అధికారి నాగారాజ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, వైస్‌ఎంపీపీ ఆంజనేయులు, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ చిలుము హనుమంత్‌రెడ్డి, సర్పంచ్‌లు వికాస్, వెంకటేశం, సిద్ధాగౌడ్, ఎంపీటీసీలు ప్రభాకర్, శ్రీహరి, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు జయరాంరెడ్డి, ఆంజనేయులు, రాములు, మోహన్, రవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు లక్ష ఓట్లు పడాలే

గజ్వేల్, అక్టోబర్ 3: గజ్వేల్ నుంచి కేసీఆర్ మూడోసారి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న సందర్భంగా కులసంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన పత్రాలు మంగళవారం గజ్వేల్ పర్యటనలో భాగంగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆర్యవైశ్య, పద్మశాలీ, కుమ్మర, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. లక్ష ఓట్లకు తగ్గకుం డా నియోజకవర్గంలో కేసీఆర్‌కు ఓట్లు పడాల న్నారు. గజ్వేల్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్‌కు భారీ మెజార్టీ కట్టబెట్టాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657